# బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

**● బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్**



గాంధీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

ముషీరాబాద్ / చిక్కడపల్లి, నవంబర్ 20 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. సోమవారం గాంధీనగర్ డివిజన్‌లో లింక్ బ్రిడ్జి వద్ద నుంచి ప్రచారం ప్రారంభించారు. యువవజన నాయకుడు ముఠా జయసింహ, నాయకులు,కార్యర్తలతోకలిసి ఆయన ప్రచారం చేశారు.

**ముఠా గోపాల్‌కు ప్రజల మద్దతు..**

గాంధీనగర్ డివిజన్‌లోని పీపుల్స్ పార్క్ కాలనీ అసోసియేషన్ వాసులు సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌ను కలిసి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించానని తెలిపారు. మరో సారి గెలిపిస్తే నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, అసోసియేషన్ అధ్యక్షుడు అధ్యక్షుడు గంగారాజు, జి. గణేశ్, ఆంజనేయులు, మోహన్‌రావు, టి.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

**బస్తీల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం..**

ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బస్తీల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తమ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం అడిక్‌మెట్, ముషీరాబాద్, రాంనగర్ డివిజన్‌లలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. అడిక్‌మెట్ డివిజన్ మేడిబావి బస్తీ, టీఆర్‌టీ క్వార్టర్స్, పాతిమానగర్, ఆజామాబాద్ హట్స్ ప్రాంతాల్లో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మరో మారు అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు ముషీరాబాద్ నియోజకవర్గంలో గత పదేండ్లలో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓట్లు వేసిన గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్యామ్‌సుందర్, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, కె.సురేందర్, నేత శ్రీనివాస్, సయ్యద్ అస్లాం, మహ్మద్ ఖదీర్, అనురాధ, ప్రేమలతారెడ్డి, జెల్ల బిక్షపతి, వీరాస్వామి, సిరిగిరి శ్యామ్, రోశం బాలు, సత్యనారాయణ, ప్రవీణ్, టైలర్ శ్రీను, ఎ.శ్రీనివాస్, టక్కర్ తదితరులు పాల్గొన్నారు.




మద్దతు ప్రకటించిన పత్రాన్ని అందజేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు గంగరాజు తదితరులు

**గులాబీ శ్రేణుల ఇంటింటి ప్రచారం..**

రాంనగర్ డివిజన్ హరిగనర్, రిసాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్‌ను గెలపించాలని కోరుతూ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఓటర్లను తమ పార్టీని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మేధావులు, విద్యావంతులు ఆలోచించి పని చేసే ప్రభుత్వానికి బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలు, చేపట్టబోయే అభివృద్ధి తీరును వివరించారు.

**సుందరయ్య పార్కులో ప్రచారం..**

ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ కు మద్దతుగా ఆ పార్టీ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజస్ ఆధ్వర్యంలో సోమవారం సుందరయ్య పార్కులో ప్రచారం చేశారు. పార్టీ నాయకులు, కార్యర్తలు ప్రతి వాకర్‌ను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వెయ్యాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు దామోదర్‌రెడ్డి, బబ్లు, ఎం.వి.జనార్ధన్, రమేశ్‌రెడ్డి, జయదేవ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.




రాంనగర్‌లో ముఠా గోపాల్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి



సబర్మతినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ముఠా జయసింహ



బాగ్‌లింగంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న దామోదర్‌రెడ్డి, బబ్లూ తదితరులు



రాంనగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న రావులపాటి మోజస్

## కార్తిక నవగ్రహ వాదార్చన



శాస్త్రీయ సంగీత కళాకారులతో మంగళగిరి అదిత్యప్రసాద్

ముషీరాబాద్, నవంబర్ 20 : సప్తశృంగి సంగీతాలయం ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో కార్తిక నవగ్రహ వాదార్చన పేరిట నిర్వహించిన గానపాలన పలువురినీ విశేషంగా అలరించింది. పదహారు మంది శాస్త్రీయ సంగీత కళాకారులు సుశ్రావ్యంగా నవ గ్రహాలను స్తుతిస్తూ గానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మంగళగిరి అదిత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నృత్య కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ శేషయ్య శాస్త్రి, చంద్రశేఖర్, సునీల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి అరుణాజయేందర్‌బాబు రాజీనామా

చిక్కడపల్లి, నవంబర్ 20 : బీజేపీ మహంకాళి జిల్లా ఉపాధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ జి. అరుణాజయేందర్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం గాంధీనగర్‌లో ఆమె ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తాను పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయినప్పటికీ పార్టీలో తగినంత గుర్తింపు లేకుండా పోయిందని వాపోయారు. తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపిచినట్లు ఆమె పేర్కొన్నారు. దాదాపు 100 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు బీజేపీకి రాజీనామా చేయడం జరిగిందని తెలిపారు. సమావేశంలో నాయుకలు జి. జయేందర్ బాబు, ఆర్.కే. శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీనాథ్, శేషు కుమార్, జె. సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

నాంపల్లి కోర్టులు, నవంబర్ 20 : టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో 16వ నిందితుడు సాన ప్రశాంత్ అలియాస్ ప్రశాంత్‌రెడ్డి తరపున దాఖలైన బెయిల్ పిటీషన్‌పై సోమవారం వాదనలు ముగిశాయి. శనివారం సాయంత్రం సిట్ కస్టడీ పూర్తి కావడంతో 12వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపర్చారు. నిందితుడికి జ్యుడీషియల్ కస్టడీకి తరలిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం అధికారులు నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఒక్క రోజు కోసం సిట్ కస్టడీకి అప్పగించాలని జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. నిందితుడు భారత్‌ను విడిచి వెళ్లె ప్రసక్తే లేదని, పాస్‌పోర్టుతో పాటు తన కూతురికి సంబంధించిన వైద్య రిపోర్టులను అధికారులకు సమర్పించడం జరిగిందని న్యాయవాది కోర్టుకు వివరించారు. షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేయాలని కోరారు. పీపీ మాత్రం అభ్యంతరం వ్యక్తం చేశారు. నిందితుడి దగ్గర నుంచి ఇంకా సమాచారాన్ని సేకరించాల్సి ఉందని, విచారణ కొనసాగుతుందన్నారు. ఇరు వర్గాల వాదనలు విన్న మెజిస్ట్రేట్ జి. ఈశ్వరయ్య తీర్పును మంగళవారానికి వాయిదా వేశారు.

## ముజీబ్‌హుస్సేనీకి విద్యారత్న అవార్డు




టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ముజీబ్‌హుస్సేనీని విద్యా రత్న అవార్డుతో సన్మానిస్తున్న షేక్ అబ్దుల్ రహమాన్

సుల్తాన్‌బజార్, నవంబర్ 20 : టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీకి విద్యా రత్న అవార్డు వరించింది. సోమవారం నాంపల్లిలోని జిల్లా శాఖ కార్యాలయంలో ఆల్ ఇండియా ఉలేమా బోర్డు, ఆల్ ఇండియా ఇన్సానియత్‌కి కిద్మాత్ సొసైటీ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ నేషనల్ ఎడ్యుకేషన్ డేను పురస్కరించుకొని ముజీబ్‌హుస్సేనీని విద్యా రత్న అవార్డుతో సన్మానించారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి అవార్డును ప్రదానం చేసిన షేక్‌అబ్దుల్ రహమాన్, సామాజిక కార్యకర్త ఖుద్దూస్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన తల్లి దండ్రులు అన్వరున్నీసా బేగం, అసదుద్దీన్ పేరిట ట్రస్ట్ నెలకొల్పి సేవలు చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా శాఖ కార్యదర్శి ఎస్.విక్రమ్‌కుమార్, కోశాధికారి జక్కుల బాలరాజ్, నాల్గవ తరగతి కేంద్ర సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, మాజీ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకృష్ణారెడ్డి, జిల్లా ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, ముస్తఫాషరీఫ్ పాల్గొన్నారు.